# అహింసా పరమో ధర్మ.. నినాదం ఆచరణీయం కావాలి

నెల్లూరు (వేదాయపాళెం),జూన్12(ప్రభ న్యూస్): జాతిపిత మహాత్మగాంధి అనుసరించిన శాంతి,జాలి, దయ, కరుణ,ప్రేమ,అహింస పరమో ధర్మః తదితర సందేశాత్మక నినాదాలు మైనర్ బాలబాలికల పట్ల ప్రతి ఒక్కరికీ ఆచరణీయం కావాలని జిల్లాసమగ్ర బాలల సంరక్షణాధికారి బి సురేష్ పిలుపునిచ్చారు.ప్రపంచ బాలకార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగాజిల్లా సమగ్ర బాలల సంరక్షణ.. బాలకార్మికశాఖ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం బాలకార్మిక వ్యవస్థనిర్మూలనపై బుధవారం ఐసీడిఎస్,ఐసీపిఎస్, ఇతర లైన్‌డిపార్ట్‌మెంట్ల అధికారులు, అంగన్‌వాడీల ఆధ్వర్యంలో స్థానిక గాంధిబొమ్మ సెంటర్ నుంచి వీఆర్‌సీ కూడలి వరకు సందేశాత్మక నినాదాలతో 2కె రన్ ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా తొలుత జిల్లాసమగ్ర బాలల సంరక్షణాధికారి బిసురేష్ మాట్లాడుతూ ప్రపంచ బాలకార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భాన్ని పురస్కరించుకొని ఈనెల 1నుంచి 30వరకు జిల్లా అంతటా స్పెషల్‌డ్రైవ్ కార్యక్రమాల ద్వారా బాలకార్మికులను గుర్తించడం జరుగుతుందన్నారు. డిఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ పెంచలయ్య మాట్లాడుతూ విద్య, ఉద్యోగ, ఉపాధి రంగాలలో అభివృద్ధిసాధికారతకు అవసరమైన అంశాల గురించి తెలుసుకునేందుకు మాత్రమే సోషల్ మీడియాను ఉపయోగించడం శ్రేయస్కరమన్నారు. దిశపోలీసు స్టేషన్ అధికారి సతీష్ మాట్లాడుతూ భావిభారత పౌరులైన బాలలు అన్నిరంగాల్లోనూ సాధికారత సాధించాలని, దిశ యాప్, గృహ హింస చట్టాలతోపాటు హెల్ప్ లైన్ నెంబర్లు 1098, 181పై పూర్తి స్థాయి అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో డిసిఎల్ వెంకటేశ్వర్లు,చైల్డ్ లేబర్ అధికారులు హరిబాబు,రామారావు, నాయుడు, సిడబ్ల్యూసీ సభ్యుడు శ్రీనివాసరావు, సిజేడబ్ల్యూఎస్ డైరెక్టర్ శ్రీనివాసరావు,జిల్లా సమగ్ర బాలల సంరక్షణ సిబ్బంది, దుర్గాన్రర్సింగ్ కళాశాల విద్యార్థినులు పాల్గొన్నారు.

ర్యాలీ నిర్వహిస్తున్న ఐసీడీఎస్, ఐసీపీఎస్ అధికారులు, అంగన్‌వాడీలు

## ఆత్మకూరు అభివృద్ధి ఆనంతోనే సాధ్యం : లక్ష్మీరెడ్డి

అనంతసాగరం, జూన్ 12 (ప్రభ న్యూస్) ః వైసీపీ ప్రభుత్వంలో ఆత్మ కూరు నియోజకవర్గం అన్నీ రకాలుగా వెనుకబడిం దని, సార్వత్రిక ఎన్నికల అనంతరం తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పాటు ఎమ్మెల్యేగా మంత్రిగా ఆనం రామనారాయణ రెడ్డి సారథ్యంలో ఆత్మకూరు నియోజకవర్గం అన్నీ విధాలుగా అభివృద్ధి చెందుతుందని అనంతసాగరం మండలం పడమటి ఖమ్మంపాడు మాజీ ఎంపీటీసీ సభ్యులు వద్ది బోయిన లక్ష్మిరెడ్డి స్పష్టం చేశారు. ప్రమాణ స్వీకార కార్యక్రమం అనంతరం గేట్వే హోటల్లో బుధవారం ఆత్మకూరు నియోజవర్గ ఎమ్మెల్యే ఆనం రామనారాయణ రెడ్డిని విజయ డైరీ డైరెక్టర్ తలచూరు సుబ్బరాయుడుతో కలిసి ఆనంను ప్రత్యేకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆత్మకూరు నియోజకవర్గంలో పడమటి ఖమ్మంపాడు గ్రామానికి ఓ ప్రత్యేకత ఉందని, నియోజకవర్గ స్థాయిలో పోటీతత్వంలో తెలుగుదేశం తరపున సర్పంచ్ స్థానాన్ని వైసీపీకి ధీటుగా గెలుచుకున్నామని ఆయన తెలిపారు. పడమటి ఖమ్మంపాడు గ్రామాన్ని వైసీపీ ప్రభుత్వంలో చిన్న చూపు చూశారని, అక్రమ ఇసుక మాఫియాపై పలు ధపాలుగా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినా అధికార మదంతో ఫిర్యాదులను తిరస్కరించి చిన్న చూపు చూశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రాభివృద్ధితోనే ఆత్మకూరు సంక్షేమం సాధ్యమవుతుందని, క్యాబినెట్ కూర్పులో ఆనంకు మంచి పదవి లభిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

ఎమ్మెల్యే ఆనంకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న లక్ష్మీరెడ్డి

## నారావారి సెంటర్‌లో టీడీపీ నేతల సంబరాలు

నెల్లూరు(జడ్పీ), జూన్ 12 (ప్రభ న్యూస్) ః ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు నాల్గవ సారి ప్రమాణ స్వీకారం చేసిన శుభ సందర్భంగా బుధవారం నెల్లూరులోని నారావారి సెంటర్‌లో టీడీపీ క్లస్టర్ ఇన్‌చార్జ్, మాజీ కార్పొరేటర్ అంచూరు జానకి, అంచూరు శ్రీనివాస్ నాయుడుల ఆధ్వర్యంలో సంబరాలను ఘనంగా నిర్వహించారు. రాష్ట్రంలో అరాచకనియంతపాలన అంతమైపోయి.. రాష్ట్రానికి నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టినందుకు సంతోషం వ్యక్తం చేస్తూ కేక్ కట్ చేసి అభిమానులకు, కార్యకర్తలకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతి థిగా రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి హాజరై అంచూరు జానకిని అభినందించి ఆమెకు స్వయంగా కేక్ తినిపించారు. టీడీపీ ప్రభుత్వ పాలనలో రాష్ట్రం స్వర్ణాంధ్రప్రదేశ్‌గా మారనుందన్నారు. అలాగే జిల్లా మంత్రులుగా పొంగూరు నారాయణ, ఆనం రామనారాయణరెడ్డిలు ప్రమాణ స్వీకారం చేశారన్నారు. వారిరువురి సారథ్యంలో జిల్లా అన్నిరంగాల్లో అభివృద్ధి చెందుతుందని ధీమా వ్యక్తం చేశారు. అదేవిధంగా నగరం లోని బాలాజీనగర్, నర్తకీ సెంటర్, కోటమిట్ట తదితర ప్రాంతాల్లో కూడా ఆయా డివిజన్ల టీడీపీ నాయకులు, మైనార్టీ నాయకుల ఆధ్వర్యంలో నారా చంద్రబాబు నాయుడు సీ ఎంగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా సంబరాలు అంబరాన్నంటాయి. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఉచ్చి భువనేశ్వరి ప్రసాద్, కానీ మస్తాన్, మల్లి, నలిశెట్టి శ్రీని వాసులు, సుభాని బాషా, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సంబరాల్లో పాల్గొన్న కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి,అంచూరు దంపతులు

## పార్టీ కార్యకర్తలకు ఘన సన్మానం

ముత్తుకూరు, జూన్ 12 (ప్రభ న్యూస్) ః టీడీపీ కార్యకర్తలకు బుధవారం సన్మానం జరిగింది. ఈ సందర్భంగా ప్రసాద్‌తో పాటు మరి కొంత మందికి సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తది తరులు పాల్గొన్నారు.

సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న గ్రామస్తులు

## బాల కార్మికులు లేని సమాజాన్ని నిర్మిద్దాం

కావలి, జూన్ 12 (ప్రభ న్యూస్) ః బాల కార్మికులు లేని సమాజాన్ని నిర్మించేందుకు ప్రభుత్వాలు, పౌర సమాజం కలిసి సమిష్టిగా పనిచేయాలని కావలి సోషల్ రిఫార్మర్స్ అధ్యక్షులు డాక్టర్ చేవూరు చిన్న అన్నారు. నెల్లూరు జిల్లా కావలి పట్టణంలోని రెడ్ క్రాస్ భవనంలో ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవాన్ని కావలి సోషల్ రిఫార్మర్స్ స్వచ్ఛంద సేవా సంస్థల నిర్వాహకులఆధ్వర్యంలో బుధవారం పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కావలి సోషల్ రిఫార్మర్స్ తోట వెంకటేశ్వర్లు, దిలీప్ కుమార్ రాయపాటిలు మాట్లాడుతూ బాలకార్మికులను గుర్తించి వారికి అన్నీ వసతులను కల్పించి సంపూర్ణంగా బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించాలన్నారు. కావలి సోషల్ రిఫార్మర్స్ మొఘల్ సలీం బేగ్, షేక్ రఫీ అహ్మద్, మారు తి రామారావు, సాయి తేజ, కిరణ్ కుమార్, చేవూరు వీక్లీఫ్, జమీర్, రవి కుమార్ పాల్గొన్నారు.

## రైళ్లలో దొంగతనాలు

నెల్లూరు(క్రైం), జూన్ 12 (ప్రభ న్యూస్) ః నెల్లూరు జిల్లా కావలి మధ్య రెండు ఎక్స్‌ప్రెస్ రైళ్లలో దొంగతనాలు జరిగిన ఘటన మంగళవారం అర్ధ రాత్రి చోటుచేసుకుంది. సేకరించిన సమాచారం మేరకు వివరాలిలా ఉన్నాయి. కావలి శ్రీవెంకటేశ్వరపాళెం రైల్వే స్టేషన్‌లో నరసాపురం నుంచి ధర్మవరం వెళ్లే ఎక్స్‌ప్రెస్ రైలును గుర్తుతెలియని వ్యక్తులు చైన్ లాగి ఆపారు. అదే మార్గం లో సాయినగర్ నుండి తిరుపతికి వెళ్లే స్పెషల్ రైలును సైతం చైన్ లాగి ఆపారు. ఈ క్రమంలో ఈ రెండు రైళ్లలో ఒక మహిళకు చెందిన బ్యాగు, మరోకరిది పైను దొంగతనం జరిగినట్లు సమాచారం. ఇదే విషయంపై రైల్వే సీఐ భుజంగ రావు వివరణ కోరగా ఎలాంటి ఫిర్యాదు అందలేదని సమాధానమిచ్చారు.

# గనులకు కన్నం .. సర్కారుకు సున్నం..!

క్రషర్‌లో పనిచేస్తున్న యంత్రాలు

- లీజు ప్రాంతం దాటి వైసీపీ నాయకుడి దందా
- ఎస్ఎల్‌వీ స్టోన్ క్రషర్‌కు .. రూ.75 కోట్ల జరిమానా
- తవ్వకాలపై 15 రోజుల్లో వివరణ ఇవ్వాలి
- నోటీసులు జారీ చేసిన అధికారులు

రాపూరు(రూరల్), జూన్ 12 (ప్రభ న్యూస్ )ః రాష్ట్రంలో అధికారం మారడంతో అధికారులు గనుల అక్రమ తవ్వకాలపై నిఘా పెంచారు. దీంతో వైకాపా నాయకుల దందాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. ఇప్పటికే క్వార్జ్అక్రమ తవ్వకాలకు రూ.255 కోట్ల జరిమానా వేసిన అధికారులు.. తాజాగా ఓ వైకాపా నేతకు రూ.75 కోట్లు జరిమానా విధించారు. నెల్లూరు నగరానికి చెందిన ఆ నేతకు రాపూరు మండలం పులిగిలపాడులో సర్వే నెంబర్ ః 6/పీలో 7.55 ఎకరాల విస్తీర్ణంలో మూడు క్వారీలు ఉన్నాయి. అనుమతి తీసుకున్న ప్రాంతంలో కాకుండా.. బయట ప్రాంతంలో కూడా కంకర తవ్వకాలు ప్రారంభించారు. దీనిపై ఫిర్యాదులు అందడంతో మూడేళ్ల కిందట పరిశీలించిన అధికారులు మూడు క్వారీల్లో 3.52 లక్షల క్యూబిక్ మీటర్ల ఖనిజాన్ని నిర్దేశిత ప్రాంతంలో కాకుండా బయట తవ్వినట్లు గుర్తించారు. దీనికి రూ.9.12 కోట్లు జరిమానాను విధించారు. అయినా ఆ తవ్వకాలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి.

### అనుమతులకు మించి కంకర తవ్వకాలు

ఎన్నికల కోడ్ వచ్చిన తర్వాత భూగర్భ గనుల శాఖ అధికారులు అక్రమ తవ్వకాలపై ప్రత్యేక దృష్టి పెట్టారు. ఇందులో భాగంగా ఎస్ఎల్‌వీ స్టోన్ క్రషర్ నుంచి అనుమతికి మించి 37,936 క్యూబిక్ మీటర్ల కంకరను తరలించినట్లు గుర్తించారు. దీనికి గానూ క్యూబిక్ మీటరుకు రూ.90 చొప్పున లెక్కించి ఆ మొత్తానికి ఐదు రెట్లు జరిమానా విధించారు. దానికి డీఎంఎఫ్, మెరిట్, ఐటీ అన్నీ కలిపి రూ.2.30 కోట్లు విధించారు. నిర్దేశించిన ప్రాంతంలో కాకుండా ఇతర ప్రాంతాలను అక్రమించి 10,07,336 క్యూబిక్ మీటర్ల కంకర అక్రమంగా తరలించినట్లు గుర్తించి దానికి గాను పదిరెట్ల జరిమానా విధించారు. దీని ప్రకారం మొత్తం రూ.114.18 కోట్లయింది. ఇందులో రూ.39.13 కోట్లకు గతంలోనే నోటీసులు ఇవ్వగా.. ప్రస్తుతం రూ.75 కోట్లు జరిమానా విధించారు. అలాగే అనుమతి తీసుకున్న దానికంటే ఎక్కువ కంకర తరలించడం, ఇతర ప్రాంతాల్లో తవ్వకాలపై 15 రోజుల్లో వివరణ ఇవ్వాలని నోటీసులు జారీ చేశారు.


**వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్**

VASTU HOUSING FINANCE

యూనిట్ 203 & 204, 2వ అంతస్తు, "ఎ" వింగ్, నవభారత్ ఎస్టేట్, జకారియా బందర్ రోడ్డు,, సేవ్రి (వెస్ట్), ముంబాయి 400015, మహారాష్ట్ర, సిఐఎన్ నెం : యు65922ఎంహెచ్2005పిఎల్‌సి272501

**స్వాధీనత ప్రకటన**

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 9తో చదవబడే సెక్షన్ 13(12) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ దిగువ పేర్కొనబడిన రుణగ్రహీతలకు డిమాండ్ నోటీసు జారీచేసి సదరు నోటీసులు స్వీకరించిన తేదీ నుండి 60 రోజుల లోపు సంబంధిత నోటీసులలో పేర్కొనబడిన మొత్తాన్ని తిరిగి చెల్లించవలసినదిగా కోరడమైనది.రుణగ్రహీతలు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున దిగువ పేర్కొనబడిన తేదీన సదరు రూల్స్ యొక్క రూల్ 9తో చదువబడే సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద నాకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ దిగువ పేర్కొనబడిన ఆస్తిని దిగువ సంతకందారు స్వాధీనం చేసుకోవడం జరిగింది.

ప్రత్యేకించి రుణగ్రహీత మరియు గ్యారంటారు మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరపకూడదు మరియు ఆస్తితో ఏవేని లావాదేవీలు జరిపితే దిగువ పేర్కొనబడిన మొత్తం మరియు ఆస్తి వడ్డీ, ఖర్చులు మొదలగు వాటి కొరకు వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ శాఖ వారి ఛార్జికి లోబడి వుండగలదు.

| క్ర. సం. | రుణగ్రహీత, సహరుణగ్రహీత పేరు మరియు ఎల్ఎఎన్ నెం. | డిమాండ్ నోటీసు తేదీ మరియు మొత్తం | ఆస్తి వివరణ | స్వాధీనతా తేదీ & రకం |
|---|---|---|---|---|
| 1 | సూర్యముని పెరుమామిళ్ళ మహాలక్ష్మి పెరుమామిళ్ళ LP0000000012741 | 18-సెప్టెంబర్-21 రూ.681673 31- ఆగస్టు-21 నాటికి | ప్లాట్ నెం.5 డి నెం. 23/257 (పాత డి నెం.23/12-1-ఎ-3-1) వార్డు నెం.23, నాగులకట్ట వీధి, దయానంద స్కూల్ (పాత) దగ్గర , జమ్ములమడుగు గ్రామఫీల్డ్ ఓయనంద స్కూల్ పాత దగ్గర, ఆంధ్రప్రదేశ్ -516434 | 08-జూన్-2024న భౌతిక స్వాధీనత చేపట్టబడినది |

తేది : 13.06.2024
ప్రదేశం : నెల్లూరు

సం/- అధీకృత అధికారి,
వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్



**శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్**

నమోదిత కార్యాలయం : 501, సల్‌కాన్ అరుం, జసోలా జిల్లా సెంటర్, కొత్తఢిల్లీ - 110025
సిఐఎన్ : యు65900డిఎల్2020పిఎల్‌సి366027

**వేలం ప్రకటన**

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క దిగువ తెల్పిన రుణగ్రహీతలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంక్ వారి నుండి వారిచే పొందిన బంగారంపై రుణం/లు బ్యాంకు వారిచే జారీచేయబడిన వ్యక్తిగత నోటీసులతో సహా వివిధ డిమాండ్లు మరియు నోటీసులు ఇచ్చినప్పటికి వారిచే సర్దుబాటు చేయబడలేదు రుణగ్రహీతలందరికీ ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంకు వారితో సెక్యూరిటీగా ఉంచిన బంగారు ఆభరణాలు వేలం వేయుటకు నిర్ణయించబడినది మరియు రుణాలు పొందిన శాఖ ఆవరణలలో తదనుగుణంగా 27.06.2024న మ॥03.00గం॥లకు వేలం తేదీగా నిర్ణయించబడినది. రుణగ్రహీతలతో సహా అందరు ఖాతాదారులు మరియు యావన్మంది ప్రజలు వేలం యొక్క నియమనిబంధనల ప్రకారం ఈ వేలంలో పాల్గొనగలరు.

| శాఖ | ఖాతా నెం. | ఖాతాదారుని పేరు | తండ్రి/ భర్త లేదా భార్య పేరు | చిరునామా | ఖాతా తెరచిన తేది | చెల్లించవలసిన మొత్తం |
|---|---|---|---|---|---|---|
| జూబ్లీహిల్స్ | 101042518297 | నాగేశు రాజేష్ | తండ్రి వెంకటేశ్వర్లు | కొత్తపేట, ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు, ఆంధ్రప్రదేశ్ 524221 | 10/10/2023 | 356,929.60 |
| జూబ్లీహిల్స్ | 101042518295 | నాగేశు రాజేష్ | తండ్రి వెంకటేశ్వర్లు | కొత్తపేట, ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు, ఆంధ్రప్రదేశ్ 524221 | 10/10/2023 | 249,150.21 |
| జూబ్లీహిల్స్ | 103942510871 | నాగేశు రాజేష్ | తండ్రి వెంకటేశ్వర్లు | కొత్తపేట, ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు, ఆంధ్రప్రదేశ్ 524221 | 26/03/2024 | 201,637.54 |
| జూబ్లీహిల్స్ | 103942510917 | నాగేశు రాజేష్ | తండ్రి వెంకటేశ్వర్లు | కొత్తపేట, ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు, ఆంధ్రప్రదేశ్ 524221 | 30/03/2024 | 96,948.69 |
| జూబ్లీహిల్స్ | 103942511020 | నాగేశు రాజేష్ | తండ్రి వెంకటేశ్వర్లు | కొత్తపేట, ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు, ఆంధ్రప్రదేశ్ 524221 | 06/04/2024 | 76,984.23 |

**వేలం తేది : 27.06.2024న మ॥03.00గం॥లకు**

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం నుండి ఏదేని ఖాతాను తొలగించుట లేదా రద్దు చేయుటకు బ్యాంకు వారు హక్కు కలిగి ఉన్నారు.

సం/- అధీకృత అధికారి, శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్